www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 03 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

## హెచ్‌సియు భూముల స్వాధీనం ఆపాలి




2లో

-విద్యార్థులపై నిర్బంధం దుర్మార్గ చర్య
-లాఠీ ఛార్జ్ చేయడం అన్యాయం
-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

# భద్రాద్రి ఆలయాభివృద్ధే ప్రతిష్టాత్మకం



- ఇప్పటికే నమూనాలు సిద్ధం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాడవీధులు నిర్వాసితులకు పరిహారం పంపిణీ
- అప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి, ఇప్పుడు రేవంత్ రెడ్డి
- దేశంలోనే తలమానికంగా మారనున్న భద్రాద్రి

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరాముడు సతీ సమేతంగా నడయాడిని పుణ్యభూమి భద్రాచలాన్ని ప్రతిష్టాత్మకంగా,దేశంలోనే తలమానికంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఈ దశగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా మంత్రులు తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో నూతన దేవాలయ నమూనాను ఆర్కిటెక్ట్ ఆనందసాయితో సిద్ధం చేయించారు. దేశంలోనే భద్రాచలం

మిగతా 2లో..

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకే శాఖ మహాసభలు

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా




**ప్రజాపక్షం/ఇల్లందు:** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకే శాఖ మహాసభలు నిర్వహించుకుంటున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని నెంబర్ 2 బస్తి ఆరో వార్డులో బుధవారం జరిగిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో ఆవిర్భవించి దేశ స్వతంత్రం పోరాటంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం బానిస బ్రతుకుల విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు సోదరుల ప్రాణ త్యాగంతో తెలంగాణ భారతదేశంలో విలీనమైందన్నారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గా పేద ప్రజల పక్షాన ఎర్రజెండా అండగా ఉంటూ ప్రజల హృదయాలలో ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో క్షేత్రస్థాయిలో

మిగతా 2లో..

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి




-ఉచితంగా సన్నరకం బియ్యం పంపిణీ
-మీడియా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు డా॥పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డిలతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్నబియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపిడివో కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. రూ. 50వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు

మిగతా 2లో..

# శ్రీరామ నవమి పనులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి



- సిఎం రాక కోసం మూడు హెలీప్యాడ్లు
- దేవాదాయశాఖ కమీషనర్ శ్రీధర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ నెల 6వ తేదిన భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం, మరుసటి రోజు నిర్వహించే పట్టాభిషేకానికి దేశనలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అప్పగించిన పనులను ఆధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం స్థానిక సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వైభవోపేతంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి పెద్ద ఎత్తున వివిఐపి, విఐపిలతో పాటు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని చెప్పారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాలు తరబడి సీతారాముల కళ్యాణ వేడుకను నిర్వహిస్తున్నారని, తరలివచ్చే భక్తుల కోసం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని చలువ పందిళ్లు, ఫాగ్మిస్ట్, మంచినీరు, మజ్జిగ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ స్వామి కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎల్ఇడి టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2లో..

# భద్రాద్రి ఆలయాభివృద్ధే ప్రతిష్టాత్మకం

(మొదటిపేజీ తరువాయి)
రామాలయం అంటే ఓ రేంజ్‌లో ఉండేలా ఆ నమూనాలు ఉన్నాయి. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో భద్రాచలాన్ని పూర్తిగా విస్మరించారని, యాదగిరిగుట్ట నర్సింహ స్వామి ఆలయాన్ని బిఆర్‌ఎస్ ప్రభుత్వం సర్వాగం సుందరంగా తీర్చిద్దింది. ఆ తర్వాత కొండగట్టు అంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి కూడా పూనుకుంది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పెద్దదైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని బిఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించడాన్ని రామభక్తులతో పాటు పలువురు తప్పుపట్టారు. సాక్షాత్తూ తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసిఆర్ పదేళ్లలో కేవలం ఒక్కటంటే ఒక్క సారి మాత్రమే భద్రాచలం ఆలయంలో జరిగే సీతారాముల పెళ్లి వేడుకకు వచ్చారు. భద్రాచలం ఆలయాభివృద్ధి పలు అంశాల దృష్ట్యా బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఇష్టం లేదని పలు సందర్భాల్లో తేటతెల్లమైంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం ఆలయాన్ని దేశంలోనే తలమానికంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంతో పాటు ఈ ప్రాంత అనేక సమస్యల పరిష్కారానికి పెద్దపీఠ వేస్తామని ప్రచారం చేశారు. దీంతో ఇక్కడి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన డా. తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. కానీ కథ అడ్డం దిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు, ప్రజాలకు ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండేందుకు ఎంఎల్‌ఏ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక్కడి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం భద్రాద్రి ఆలయాన్ని దేశంలోనే తలమానికంగా మార్చేందుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఒప్పించి రంగం సిద్ధం చేశారు.

**కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం...**

భద్రాచలం రామాలయాభివృద్ధి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకం. ఆలయాల అభివృద్ధిలో భాగంగా ఇక మిగిలిన పెద్ద ఆలయం ఈ రామాలయం ఒక్కటే. యాదాద్రికి ధీటుగా భద్రాద్రిని అభివృద్ధి చేసి ఇక్కడ కాంగ్రెస్ మార్క్ చూపించాలనే తపనతో ముఖ్యమంత్రి ఉన్నారు. ఈనెల 6న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చే అవకాశం ఉండటంతో ఆ రోజే తన నోట ఈ అభివృద్ధి మాట వస్తుందని అంతా ఆతృతంగా ఎదురు చూస్తున్నారు. గతంలో ఆర్కిటెక్ట్ ఆనందసాయి పలు నమూనాలు సిద్ధం చేశారు. అప్పుడు కూడా తుమ్మల ప్రధానభూమికి పోషించారు. ఇప్పుడు అదే ఆనందసాయితో నూతన నమూనాలను గీయించారు. సిద్ధం చేసిన నూతన నమూనాల ప్రకారం ఆలయాన్ని రూపొందిస్తే దేశంలోనే ఇలాంటి అత్యంత అందమైన, సుందరమై ఆలయం మరొకటి ఉండదు. ఆలయాల అభివృద్ధిలో కేసిఆర్‌కు ధీటుగా తన మార్కు చూపించుకోవాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన ఆలయాభివృద్ధి పూనుకోవాల్సిందే అని, పూనుకుంటారని తీవ్ర చర్చసాగుతోంది. ఇది కాంగ్రెస్‌పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకం కాబట్టి రామయ్య ఆలయాభివృద్ధి జరిగితీరుతుందని భక్తులు ఆశిస్తున్నారు.

**నాడు, నేడు ...**

భద్రాద్రి ఆలయాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనే చెప్పవచ్చు. 2012సం.లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాఢవీధుల ఏర్పాటుకు పూనుకుని నిధులు సైతం విడుదల చేశారు. కొందరు నిధులు తీసుకున్నప్పటికీ ఒకరిద్దరు కోర్టును ఆశ్రయించారు. అది అప్పటి కథ, కాగా ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ మాఢవీధుల కోసం నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు సరసమైన పరిహారాన్ని అందిస్తున్నారు. ఇందు కోసం 40 కుటుంబాల వారికి రూ.34,45,86,000 పరిహారాన్ని అందించారు. మాఢవీధుల పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంఖుస్థాపన చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తే అప్పుడు, ఇప్పుడు భద్రాద్రి ఆలయాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్దితో అందని అర్థమవుతోంది. ఇక నూతన ఆలయం ఏర్పాటే తరువాయిగా ఉంది.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శాఖ మహాసభలు



(మొదటిపేజీ తరువాయి)
పార్టీని బలోపేతం చేసేందుకు శాఖా మహాసభలు నిర్వహించుకుంటు దని తెలిపారు. ఇల్లందు ప్రాంతంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా కమ్యూనిస్టు పార్టీని ఎర్రజెండాని వీడకుండా నమ్మిన సిద్ధాంతం కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఇల్లందు కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ విప్లవ జేజేలు పలుకుతుందని అన్నారు. ఈనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలు కొమ్ము కాస్తూ వారికి అనుకూలమైనటువంటి చట్టాలు తీసుకొచ్చి ప్రజలను దోపిడీకి గురి చేస్తుందని, డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందని, మరో పక్క రైతులను స్వతంత్రంగా జీవించకుండా కార్పొరేట్ శక్తులకు బానిసలను చేసే చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల శ్రమదోపిడికి కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలే నిదమర్శనమని తెలిపారు. ప్రజలను మభ్య పెడుతు మతాల పేరుతో పక్కదారి పట్టిస్తున్నారని ఈ విధానాలు ఎంతో కాలం సాగవని ప్రజలు వాటిని గమనించిన రోజున తిరుగుబాటు తప్పదని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు తర తమ భేదం లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతారనేటువంటి భావన ప్రజల్లో ఉంది కనుకనే సిపిఐ పార్టీ అభ్యర్థిగా ప్రజల మనిషి ప్రజానాయకుడు కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుండి గెలిచి అసెంబ్లీలో మాట్లాడుతున్నటువంటి తీరు ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి వద్ద శ్రీను, ఆవర వార్డు శాఖ కార్యదర్శి వల్లాల రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు గికురు వెంకన్న, షేక్ వలి, కొమరయ్య, అంజయ్య, దొంతర బోయిన రాము, కాశబోయిన నగేష్, ఈర్ల శివుడు, ధర్మేందర్ మోహన్, సాయి, బంధం లక్ష్మీ, రాజేశ్వరి, నీల, మల్లేశ్వరి, సరిత, లక్ష్మీ, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)
సబ్సిడీ యూనిట్లు లభిస్తాయన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 ఏళ్ల నుంచి 55 ఏళ్ల వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్, రేషన్‌కార్డు లేదా ఆదాయ ధృవీకరణ, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు మూడు రోజుల్లో జారీ చేసేలా తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. స్క్రూటీ యూనిట్‌లో స్పెషల్ లిస్ట్ అధికారులను సైతం ఉంచుతామన్నారు. సెక్టార్ల వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికీ యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాలకు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రేషన్ షాపులో లబ్దిదారులకు కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ వెరిఫికేషన్ చేస్తామని సరిగ్గా పనిచేయని డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. లబ్దిదారులకు సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఎస్‌సి కార్పోరేషన్ ఇంచార్జి ఈడి నవీన్‌బాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా।। పురందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి పనులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)
అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఇప్పటికే బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని, అవి ఈ నెల 12వరకు జరుగుతాయని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ఆన్లైన్‌లో టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని, ఎక్కువ భక్తులు తలంబ్రాలు, ప్రసాదాలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసి బస్సుల్లో కూడా తలంబ్రాలు అందజేస్తారని, ముఖ్యమంత్రి రాక కోసం మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు, గోదావరి తీరంలో ప్రమాదహెచ్చరిక బోర్డులు, స్నానఘట్టాల వద్దజాగ్రత్త చర్యలు, గజీతగాళ్లు, నాటుపడవలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఆరు ఫైరింజన్లు సిద్ధం చేస్తున్నామని, మొత్తం 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈనెల 6,7 తేదీల్లో వైన్ షాపులు బంద్ చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్ పోస్టులు పెట్టి గట్టిబందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందుగా భద్రాచలం చేరుకున్న దేవాదాయశాఖ కమీషనర్ శ్రీధర్‌కు కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు షాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఇందులో భాగంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ పిఓ రాహుల్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీఓ దామోదర రావు, దేవస్థానం ఇఓ రమాదేవితో పాటు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల స్వాధీనం ఆపాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సియు) భూముల స్వాధీనాన్ని వెంటనే ఆపాలని విశ్వ విద్యాలయంలో దౌర్జన్య పూరిత వాతావరణాన్ని కల్పించడం అప్రజాస్వామిక చర్య అని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థులపై నిర్బంధం, లాఠీచార్జ్‌లను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యూనివర్సిటీ అనుబంధ పిజి కళాశాల నుంచి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మంద నరేష్ లు మాట్లాడుతూ విశ్వ విద్యాలయాల్లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించాల్సింది పోయి విద్యార్థులపై దమనకాండను ప్రదర్శించడం అత్యంత బాధాకరమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం తగదన్నారు. కార్పొరేట్ శక్తులకు భూములను అప్పజెప్పే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వారు ఆరోపించారు. హెచ్‌సియు భూములను అమ్మేందుకు అక్కడ అడవులు చదును చేయాలనే పేరుతో బుల్‌డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించడం, పోలీస్ బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించడం దుర్మార్గపు చర్య అన్నారు. భూములు స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను విరమించుకుని విశ్వ విద్యాలయంలో ప్రజాస్వామ్య వాతావరణం కల్పించాలని విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్, శివ, మనోజ్‌రాజ్, అజయ్, సాగర్, భాను, సాయి, వినోద్, ప్రతాప్, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ అనుబంధం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఏప్రియల్ 5 న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) అనుబంధం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలరావు కోరారు. బుధవారం జూలూరుపాడు మండల పరిధిలో వినోబానగర్, జూలూరుపాడు గ్రామాలలో పంచాయతీ కార్మికులతో కలిసి మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) గ్రామపంచాయతీ కార్మికులకు అండగా నిలిచి, వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పంచాయితీ కార్మికుల పక్షాన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించిందని, ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించి, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, కార్మికులు నరసింహారావు, తిరుమల రావు, బద్రు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ, నాగ స్వామి, నాగులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కోతులు పట్టేందుకు ముందుకు వచ్చిన యువకుడు

**ప్రజాపక్షం/చండ్రుగొండ:** చండ్రుగొండ మండల కేంద్రంలో ఇటీవల కోతుల దండు దాడిలో వృద్దురాలు తీవ్రంగా గాయపడి ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం విధితమే. ఈ విషయంలో చండ్రుగొండకు చెందిన చోటు ఎలాగైన



కోతులను తరలించాలని తలంపుతో తానే స్వయంగా బోనులను తయారు చేసి పట్టేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట ఎంఎల్‌ఎ జారే ఆదినారాయణ చోటును కలుసుకొని అభినందించి, అతనికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కోతులను జాగ్రత్తగా పట్టి అటవీ ప్రాంతంలో వదిలేయాలని సూచించారు. ఈవిషయంలో గ్రామస్తులను సైతం సహకారం అందిస్తామని తెలపడంతో యువకుడు చోటు మరింత ఉత్సాహంతో కోతులను పట్టేందుకు సిద్ధమయ్యాడు.

# యువ వికాసం అమలుకు కట్టుదిట్టమైన చర్యలు



**-ఆన్‌లైన్ నమోదుకు సహాయకుల ఏర్పాటు**
**-లాభదాయకమైన యూనిట్లపై అవగాహన కల్పించాలి**
**-సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్లు డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కార్పోరేషన్ల క్రింద రూ. 50వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలన్నారు. యువ వికాసం సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారులకు అర్హత ఉంటే తహసీల్దార్ ఫాస్ట్‌ట్రాక్‌లో సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రాక్టికల్‌గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తుల స్క్రూటీకి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరోసారి పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఎస్‌సి కార్పోరేషన్ ఇంచార్జి ఈడి నవీన్‌బాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా॥ పురందర్, ఎల్‌డిఎం శ్రీనివాసరెడ్డి, బ్యాంకు అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మండల ప్రత్యేకాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# బలహీన పరచాలని చూసిన బలంగా నిలబడ్డాం..



**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**
**- బిఆర్ఎస్, టిడిపి, సిపిఎం నుంచి పలు కుటుంబాలు చేరిక**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ప్రత్యర్థులు సిపిఐ పార్టీ సభ్యులపై దాడులు, లూటీలు చేసి బలహీన పరచాలని కుయుక్తులు పన్నినప్పటికీ ఎర్రజెండాను రెపరెపలాడిస్తూ బలీయమైన శక్తిగా నిలబడ్డామని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ అన్నారు. బుధవారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీకి చెందిన ఉగ్గ ధనుంజయ్, బిఆర్ఎస్‌కు చెందిన పొన్నెకంటి రమేష్, నూనె ఉమేష్, సిపిఎం పార్టీకి చెందిన పొన్నెకంటి మురళి, బచ్చలకూరి వంశీ, వేర్పుల వీరు సిపిఐ పార్టీలో చేరారు. వీరికి దండి సురేష్ పార్టీ కండువను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు...స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన ఎన్నికల వ్యవస్థలో నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండానే ఏదులాపురంలో ఎగురుతుందన్నారు. ఇందుకు ఇక్కడ యువత, పార్టీ కమిట్‌మెంట్ కుటుంబాల సహ, సహకారంతోనే సాధ్యమైందన్నారు. అందుకు తగ్గట్టుగానే నిస్వార్థమైన నాయకత్వం, పరిణితి కలిగిన సైనికుల్లాంటి కామ్రేడ్స్ తోడ్పాటుతో ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నట్లు తెలిపారు. ఏదులాపురానికి ఉన్న వన్నెను మరింత ఇనుమడింప చేసేలా నేటి యువత పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎవల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ నాయకులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, దండి రంగారావు, వెంపటి సురేందర్, మామిడి శంకర్‌రెడ్డి, ఘనపవరపు వీరన్న, వెన్నం భాస్కర్, ఘనపరపు నాగయ్య, మేళ్లచెర్వు లాలయ్య, వెంపటి రాము, పొన్నెకంటి రామకృష్ణ, మేళ్లచెర్వు రవి, అశోక్‌రెడ్డి, లగిశెట్టి రమేష్, ఏఐవైఎఫ్ యువజన సంఘం నాయకులు మామింద్ల శ్రీనాథ్‌రెడ్డి, ఘనపరపు ఉపేందర్, మిరియాల నరుణ్‌తేజ్, బుద్ది రాధాకృష్ణ, మేళ్లచెర్వు సురేష్, అక్కినపల్లి దేవయ్య, మేళ్లచెర్వు రాజేష్, ఏపూరి పెద్ద గోపి, చిన్న గోపి, దండి రమేష్, పొన్నం ఉమేష్, రామకృష్ణ, రామిశెట్టి ప్రదీప్, రెబ్బగొండ్ల గోపి, గొట్టిముక్కల శ్రీహరి, మామిడాల కిరణ్, పొన్నెకంటి అఖిల్, ఏఐటీయూసీ నాయకులు మేళ్లచెర్వు గురవయ్య, గురవయ్య శ్రీను, బద్దల లింగయ్య, మల్లయ్య, పొన్నెకంటి చక్రవర్తి, ఏర్పుల బాలు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు కలెక్టర్ నివాళి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులర్పించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గోపిశెట్టి సుస్మితను సన్మానించిన ఎమ్మెల్యే రాగమయి

**ప్రజాపక్షం/ తల్లాడ :** కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన విషయం విధితమే. బుదవారం సుస్మితను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శాలువాలు, పూలదండలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమని, ఉద్యోగం ద్వారా పేద ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దీవెల కృష్ణయ్య, రాయల రాము, మూకర ప్రసాద్, ఆడపా



అనీల్‌చౌదరి, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, షేక్.యాకుబ్‌పాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీల్డ్ టెండర్ ఖరారు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు శాంపిల్ కలెక్షన్ వెహికిల్ కొరకు ఆహ్వానించిన సీల్డ్ టెండర్స్‌ను నేడు ఖరారు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కళావతి బాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 21న తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు శాంపిల్ కలెక్షన్ వెహికిల్ కొరకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల సీల్డ్ టెండర్లను ఏప్రిల్ మూడున (గురువారం) అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమక్షంలో ఓపెన్ చేసి టెండర్లను ఖరారు చేయనున్నట్లు డిఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు. సీల్డ్ టెండర్ల దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీలు ఉదయం 11 గంటలకు సమీకృత కలెక్టరేట్ ఖమ్మం నందు హాజరు కావాలని ఆమె తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. బుధవారం మధిర మండలం తొర్లపాడు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్‌గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సువర్ణ పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తొర్లపాడు గ్రామశాఖ అధ్యక్షులు కాశీబోయిన లక్ష్మణ్ రాజు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మధిర సిఐ

**ప్రజాపక్షం/మధిర :** మధిర రైల్వే అండర్ బ్రిడ్జి ఆర్‌వి కాంప్లెక్స్ ఎదురుగా మునుగోటి కళావతి షాప్ వ్యవస్థాపకులు మునుగోటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం మధిర సిఐ మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా వివిధ పనులకు మధిర వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎకెఆర్ హాస్పటల్ ఎండి కొండల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షులు రమణగుప్త, నాయకులు రంగా హన్మంతరావు, దారా బాలరాజు, గుండెమెడ బాలాజీ, వెంకట్‌రెడ్డి నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1లో కొలువు సాధించిన రాహుల్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ తల్లాడ :** గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన తల్లాడకు చెందిన చింతా రాహుల్‌ను పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిఆర్‌టియు కృషి ఫలితంగానే రాహుల్ ఉద్యోగం సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయఅమృతకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏన్కూరు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త గోపాలరావు పాల్గొన్నారు.



# ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అరెస్టు

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలోని రంగంబంజర గ్రామంలో తన నివాసం వద్ద నుండి లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి తేజబాలాజీ నాయక్, మండల నాయకులు బాణోతు సాయి నాయక్‌ను బుధవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లంబాడిలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా వీరిని ముందస్తు అరెస్టు చేశారు.



# తేళ్ల వెంకటేశ్వరరావు మృతికి టిడిపి సంతాపం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధి 13వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్, టిడిపి సానుభూతిపరుడు తేళ్ల వెంకటేశ్వరరావు(90) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని టిడిపి ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. టిడిపి వీరాభిమాని అయిన తేళ్ల వెంకటేశ్వరరావు మృతి బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ కౌన్సిలర్ గూడెల్లి నాగయ్య, కొంకా నారాయణ, టిడిపి నాయకులు అండగాల గోపీనాథ్, జయప్రకాశ్ తదితరులు ఉన్నారు.



## చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో బుధవారం త్రివేణి, కృష్ణ వేణి విద్యాసంస్థల ఫౌండర్ గొల్లపూడి ప్రకాష్ రావు చలివేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండు టెండలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు లక్ష్మీదేవిపల్లి ప్రాంతం లోని డైమండ్ సిమెంట్ షాప్ ప్రక్కన చలివేంద్రం ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీ సర్పంచులు తాటి పద్మ, భూక్య పద్మ, తాదురి రజాక్, వశ్యానాయక్, మాజీ ఎంపిటిసిలు పూణెం శ్రీను, తేజావత్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సంఘం నాయకుల అరెస్ట్



ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి : లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్, గిరిజన సంఘాలు కలిసి పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో బంజారా సంఘం నాయకులు లావుడియా ప్రసాద్, వెంకటేష్ లను లక్ష్మీదేవిపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బంజారా సంఘం నాయకులు మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో గిరిజన ఉద్యమాలను ఆపలేరని అన్నారు. బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే త్వరలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల ఇళ్లను బంజారాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం బంజారాలు చేసిన కృషిని మరవద్దని అన్నారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కట్టుకాచారం పాఠశాలలో 50 మంది విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ప్లేట్స్, గ్లాసులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్య ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యార్థులు విద్యలో ప్రవేట్ కు దీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ బడి అభివృద్ధిలో దాతలు పాలుపంచుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సురేష్ నాయక్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అనంతరం దాత ను ఘనంగా సనానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామదాసు నాయక్, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, కళ్యాణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి అని శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ మారగాని వెంకయ్య పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి లో బుధవారం పాపన్న విగ్రహం వద్ద వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొఘలాయిల దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతం ను కాపాడిన వీరుడు అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తి ఆదర్శం అన్నారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉసిరికాయల లక్ష్మయ్య, మారగాని వీరబాబు, కలకుంట్ల వెంకటేశ్వర్లు, నరసింహారావు, కొండా రమేష్, ఉపేందర్, సత్యం, మారగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలం లోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ లో కేంద్రంను చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోసైటీ అధ్యక్షుడు నాగబండి శ్రీనివాసరావు ధ్యానం కొనుగోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బురదమయంగా తురకగూడెం గ్రామ పంచాయతీ..!

ప్రజాపక్షం/కూసుమంచి : మండలం లోని తుర్కగూడెం గ్రామ పంచాయతీ మురికి కూపంగా మారింది. గ్రామంలో సమస్యలు ఎక్కడి కక్కడే తిష్టవేశాయి. ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించింది. పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పుతుందని ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమ స్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవతున్నారని విమర్శలు లేక పోలేదు. ప్రత్యేక పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొన్నది. గ్రామాలలో అంతర్గత రోడ్ల అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. గ్రామంలో ఏర్పడిన గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వివరాల్లోకి వస్తే మండల పరిధిలోని తురకగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దగ్గర పెద్ద గుంత ఏర్పడింది. దీంతో డ్రైనేజీ లేక నీరు నిల్వ ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలోని ట్రాన్స్ఫారం పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా మారింది. కూసుమంచి మండలంలో తురకగూడెం స్మశాన వాటిక దగ్గర వేసిన బోరువాటర్ ను ఎస్సీ కాలనీకు వాటర్ విడుదల చేయటం వల్ల వస్తున్నాయి. దురద, మచ్చలు, వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని మంత్రికి ఫిర్యాదు చేయగా మంత్రి పొంగులేటి అట్టి ఓటరు ఆఫ్ చేయాలని ఆదేశించినా కూడా పట్టించుకోని అధికారుల తీరు. మంత్రి పొంగులేటి చెప్పినా పటించికొని అధికారులు అట్టి నీరు వాడోదు అని చెప్పినా ఈ రోజువరకు మంత్రి ఆదేశాలు తుంగలో తొక్కారు మంత్రి మాటకే లెక్కలేకుండా పోయింది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

### పాఠశాలలో పక్కన మురుగు నీరు...

రోడ్డు వర్క్ అనే చెప్పి రెండు నెలలు గడుస్తున్నా కూడా మట్టిని తవ్వి మురికివాడగా మార్చిన కాంట్రాక్టర్ పట్టించు కోవడం లేదు అదే తీరులో అధికారులు, ఈ రోజువారకు పంటించికొని అధికారులు దీంతో మురుగు నీరు, మురుగు కాలువ నీరు చేరి దుర్వాసన వెదజల్లు తోందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో విషసర్పాలు సంచరి స్తుండటంతో భయాందోళనకు గురయ్యే పరిస్థితి దాపు రించిందని స్థానికులు పేర్కొంటున్నారు. మురుగు కారణంగా దోమలు అధికమై రాత్రి సమయంలో ప్రశాంతంగా నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే కొంతమేరకు సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామ ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.

### స్థానికంగా ఉండని గ్రామ కార్యదర్శులు..

మండలంలోని 41 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహ రిస్తున్న పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న గ్రామ పంచాయతీ తురకగూడెం గ్రామం కు ఇంచార్జ్ కృష్ణాపురం పంచాయతీ సెక్రెటరీ మాధవి కార్యదర్శగా కొనసాగుతున్నారు. దీంతో ఇంచార్జి కార్యదర్శి గ్రామాలకు సరిగ్గా వెళ్లకపోవడంతో ప్రజలు కార్యదర్శికి ఫోన్ చేసి ఎక్కడ ఉంటే అక్కడ వెళ్లి లేదా మండల హెడ్ క్వార్టర్ కు వెళ్లి లేదా గ్రామానికి రెండు మూడు రోజులకు ఒకసారి వచ్చినప్పుడు అవసరం ఉన్న పనులు చేసుకునే



పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

### గ్రామానికి రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలి

ఇన్చార్జ్ కార్యదర్శగా ఉన్న వారి స్థానంలో వెంటనే పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శను నియమిం చాలని గ్రామప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా స్థానికంగా పంచాయతీ కార్యదర్శుఉంటే ప్రజల, గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

### పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

గ్రామానికి రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలి. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపో వడంతో గ్రామంలోని సమస్యలు పరిష్కారం కావడంలేదు అని సమస్యలపై అధికారులు స్పందించాలి అని తురకగుడెం మాజీ సర్పంచ్, కౌసల్య లింగయ్య, అధికారులను కోరారు. గ్రామంలో నెలకొన్న మురికి కాలువలో చెత్త, డ్రైనేజ్ సమస్య, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి పాములు సరచరిస్తున్నాయి.

### పిచ్చి మొక్కలను తొలగించాలి

పాఠశాల పక్కనే ఈ విద్యుత్ ట్రాన్స్ఫారం...అదే దారిలో అంగన్వాడి కేంద్ర అసలే చిన్న పిల్లలు తెలిసి తెలియని వయసులో పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులు ఎప్పుడు ఏ విధంగా పొంచి ఉంటుందోని పిల్లల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలుకు పంపిస్తున్న ఇప్పటికే కోతులతో, వీధి కుక్కలతో, తట్టుకోలేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందులోనే పాఠశాలకి ఎదురుగాని ట్రాన్స్ఫారం, పక్కనే బురద, ఏమిచేయాలో తెలియక తల్లిదండ్రులు ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్ఫారం మార్చాలని గ్రామస్తులు పాఠశాల పిల్లల తల్లిదండ్రులు అందరూ ప్రాధేయ పడుతున్నారు. ఇట్టి విషయాన్ని విద్యుత్ అధికారులు స్పందించి పిల్లల భవిష్యత్తు కోసం ట్రాన్స్ఫారం మారుస్తారని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ సమీపంలో ఏర్పడిన గుంతను మురుగు నీరు పూడ్చాలి అని గ్రామంలో పరిశుభ్రతపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అధికారులని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ఎంఎల్ఏ జారే ఆదినారాయణ

ప్రజాపక్షం/చంద్రుగొండ: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలనే సంకల్పంతో సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టి ప్రారంభించుకోవడం జరిగిందని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అన్నారు. పిసిసి పిలుపు మేరకు బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు వెళ్లి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా బెండలపాడు గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదే విదంగా రాజీవ్ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం



ముఖ్యమంత్రి సహాయ నిధి 26 చెక్కులను లబ్దిదారులకు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు మింగుడు పడక ఏమి చేయాలో అర్థం కాక విమర్శిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, డిటి ప్రసన్న, నాయకులు గోవింద్‌రెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, నల్లమోతు రమణ, ఫిజల్ బక్ష, చంద్రు విజయ్, సంక శంకర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసన

ప్రజాపక్షం/బూర్గంపాడు : సారపాక గ్రామంలో గల ఐటిసి పరిశ్రమలో బుధవారం ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారులు తన్నేరు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు బల్లెం నాగేంద్ర, కాంట్రాక్ట్ కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల్ నవీన్‌ల ఆధ్వర్యంలో పిఎం 6 గేటు వద్ద నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని, విడతల వారిగా స్కిల్ మ్యాట్రిక్స్ చేసిన ప్రక్రియను తొలగించి పూర్తి తరహాలో అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడికి స్కిల్ మ్యాట్రిక్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క కార్మికుడు తన జేబుకు నల్ల బ్యాడ్జిని ధరించి వారి శ్రమకు తగిన ఫలితం అందడం లేదని యాజమాన్యానికి తన నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్లకార్డ్స్ పట్టుకొని విడతల వారీగా స్కిల్ మ్యాట్రిక్స్ మాకొద్దు, షరతులు లేని స్కిల్ మ్యాట్రిక్స్ వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ఏఐటియూసి కార్మికుల కష్టం నుండి పుట్టిందని కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటుం



దని సింగమనేని ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమానికి సీనియర్ నాయకులు స్వామిగౌడ్, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు పి ఉపేందర్, అనిల్ శర్మ, గౌతమ్, జయప్రకాష్, యువజన సంఘం అధ్యక్షులు తోకల నరేష్, పేరాల సుమంత్, బి వినోద్, లక్ష్మీ, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని వారి మద్దతును తెలియజేశారు.

# అడవి జంతువులను వేటాడితే చర్యలు : ఎమ్మెల్యే జారే

ప్రజాపక్షం/చంద్రుగొండ: అడవి జంతువులను వేటాడితే చర్యలు తప్పవని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయాల పాలైన ఇద్దరు బాధితులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను పరిరక్షించుకొనే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అడవి జంతువులను వేటాడితే కఠినమైన శిక్షలు ఉంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు వహించాలన్నారు. అడవి జంతువుల వేట కోసం విద్యుత్‌ను అమర్చితే అనుకొని ప్రమాదాలు జరుగుతాయని, అదే విధంగా అడవులకు నిప్పు పెట్టవద్దని సూచించారు. అడవులలో నీరు దొరక్క అడవి జంతువులు గ్రామ పరిసరాల్లో ఉండే చెరువులు, కుంటల వద్దకు వస్తూ ఉంటాయని దీని దృష్టిలో పెట్టుకొని జంతువులను వేటాడవద్దన్నారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ రేజంర్



ఎల్లయ్య, ఎంపీడీవో అశోక్, సెక్షన్ ఆఫీసర్ అమరేందర్, భాస్కర్, రామకృష్ణ, స్వాతి, నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, గోవింద్‌రెడ్డి, భోజ్యనాయక్, ఫజల్ పక్ష, చంద్రు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన సాదిక్ అలీకి ఆర్థికసాయం

ప్రజాపక్షం/కారేపల్లి: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లికి చెందిన తెలంగాణ తొలి ఉద్యమకారుడు సాదిక్ అలీకి రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే డాక్టర్ సాదిక అలీ కారేపల్లి నుండి ఖమ్మం స్కూటీపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. ఢీ కొట్టడంతోనే సాదిక్ అలీ కింద పడిపోయి స్పృహ తప్పి రోడ్డు పక్కన పడి ఉండగా, కొందరు వెంటనే ఆటోలో ఎక్కించుకొని ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కారేపల్లి తన స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఈవిషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కే గౌసుద్దీన్ తన ఇంటికి వెళ్లి ఆక్సిడెంట్ ఎలా జరిగింది అనే వివరాలను తెలుసుకుని, ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉందని యోగక్షేమాలను తెలుసుకుని ధైర్యంగా ఉండమని, మీకు అండగా నేనున్నానని భరోసా కల్పించారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ సాదిక్ అలీ తొలి మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించాడని కొనియాడారు. అతను త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. అలాగే తన



వంతు కర్తవ్యవగా సాదిక్ అలీకి 5000రూపాయలను నగదును అందించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు బి చందు నాయక్, షేక్ మోసిన్, సద్దాం, అబ్దుల్, వాహద్, షేక్ యాసిన్, ఫిరోజ్, షేక్ మైబల్లి, అమీర్, ముస్తాక్, షేక్ అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : పట్టణ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్త సమావేశం శేషగిరి భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.ఫహీమ్ దాదా పాల్గొని మాట్లాడుతూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన 400 ఎకరాల భూమి వేళాన్ని నిలిపివేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జరుగు చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో సెక్రెటరీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకుని వేలం వేసేందుకు సిద్ధమైందని. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అయన అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందనీ చెప్పారు. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అజీత్, సృజన్, వంశీ, రణదీర్, వినయ్, గిరిప్రసాద్, నాగరాజు వెంకట్, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/బూర్గంపాడు: రాష్ట్ర ప్రభు త్వం పేదవాడికి సన్న బియ్యం అందించాలని సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తహసీల్దార్ ముజాహిద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వయంగా లబ్దిదారులకు సన్న బియ్యం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని వినియోగించుకుని నిరుపేదలు లబ్ది పొందాలని కోరారు. పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్ బాలాజీ, స్థానికులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మోరంపల్లిబంజర్ వారంతపు సంత బహిరంగ వేలం పాట 33లక్షల 50వేలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ సంత బహిరంగ వేలం పాట గ్రామ పంచాయితీ కార్యదర్శి భవాని అధ్యక్షతన డిఎల్‌పివో సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ వారాంతపు సంత బహిరంగ వేలం పాటను బానోత్ రవీందర్ 33లక్షల 50వేల రూపాయలకు దక్కించుకున్నారు. తొలుత ఈ వేలం పాట గత నెల 28వ తేదీన నిర్వహించగా సర్కార్ పాట 35లక్షల నుండి ప్రారంభం చేయగా డిపాజిట్ దారులు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో కొంత గందరగోళం మధ్యన పాటను వాయిదా వేశారు. బుధవారం నిర్వహించిన సంత వేలంలో డిపాజిట్ దారులు ఊరటగా సర్కార్ వారి పాటను తగ్గించడంతో వేలంపాటలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి భగవద్గీత పోటీలలో పసుమర్తి శిల్పకు బంగారు పతకం



ప్రజాపక్షం/చంద్రుగొండ: జాతీయ స్థాయి భగవద్గీత ఆన్లైన్ కంఠస్థ పోటీల్లో చంద్రుగొండ గ్రామ వాసి పసుమర్తి శిల్ప ప్రతిభ కనబరిచి బంగారు పథకాన్ని సాధించింది. గత నెల 11న కర్ణాటక రాష్ట్రం మైసూర్ గణపతి సత్యానంద స్వామి దత్తపీఠం నిర్వహించిన పోటీల్లో పసుమర్తి శిల్పా 18 అధ్యాయాలు 700 శ్లోకాలను అలవోకగా కంఠస్థం చేసి అక్కడికి వచ్చిన జడ్జీలను ఆకట్టుకుని బంగారు పథకానికి ఎంపికయ్యారు. బుధవారం నాడు హైదరాబాద్‌లోని గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈసందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకించండి



ప్రజాపక్షం/కారేపల్లి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల అమ్మకం, దానిని వ్యతిరేకించిన వారిపై నిర్భంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ కేసులు పెట్టడాన్ని ఆపాలని సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వజ్జ రామారావు, తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, జి వెంకన్న, కేశగాని ఉపేందర్, చిలుముల భరత్, చార్ల రణధీర్, ఆరేళ్లి శ్రీరాములు, కోటేష్, రాజు, సైదులు, బాబు, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటలో తాటిగూడెం



ప్రజాపక్షం/కరకగూడెం: చెరువు చిన్నది.. ఆ పై వేసవి.. ఎండ తీవ్రతకు నీరంతా అడుగంటింది. ఇంకేముంది. తాటిగూ డెం గ్రామపంచాయితీ విప్ప చెట్టు గుంపు, గాంధీ నగర్ ఆధ్వర్యంలో చేపలు వేట ప్రారంభమైంది. మండల పరిధిలోని కరకగూడెం, వెంకటాపురం, చిరుమల్ల, బట్టుపల్లి, కలవల నాగారం, వీరాపురం, మోతే, బర్లగూడెం, పద్మపురం, అనంతరం, చొప్పాలాతో పాటు పలు గ్రామాల నుండి వేటకు వచ్చారు. అందులోని చేపలు జనానికి చవులూరిస్తున్నాయి. అంతా కూడబలుక్కొని ఒక్కసారిగా ఆ చెరువుపై పడి జలపుష్పాల వేట సాగించారు. కరక గూడెం మండలం, తాటిగూడెం ఊర చెరువులో మంగళవారం సామూహిక చేపలవేట సాగిం చారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలంతా ఒకేసారి చేపలు పట్టేందుకు రావడంతో అక్కడ మత్స్యజాతరను తలపించింది.

# మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి



**-చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు**
**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఏప్రిల్ నెలాఖారు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వాడవద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో బస్టాప్, ఆటో స్టాండ్ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఎస్‌సి కార్పోరేషన్ ఇంచార్జి ఈడి నవీన్‌బాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎన్. విజయలక్ష్మి , జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా॥ పురందర్, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మండల ప్రత్యేకాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన చేసిన పోరాటాల వల్లే వందేళ్లు మనగలిగాం



**- పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ**
**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
**- వెంగళరావు కాలనీ సీపీఐ శాఖ మహాసభ విజయవంతం**



ప్రజాపక్షం / పాల్వంచ : ప్రజల పక్షాన చేసిన పోరాటాల వల్లే వందేళ్లు సీపీఐ మనగాలుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. మంగళవారం రాత్రి పాల్వంచ పట్టణ పరిధి వెంగళరావు కాలనీ సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ..కార్మికులు, శ్రామికులు ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగా ఉంటుందని తెలిపారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సీపీఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ పటిష్ట కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. వందేళ్లుగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ శవ వసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శత వసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం వెంగళరావు కాలనీ సీపీఐ నూతన శాఖ కార్యదర్శిగా కుర్రు రమేష్, సహాయ కార్యదర్శులుగా దారావత్ బాలాజీ, తులసీరామ్ తో పాటు 18మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, బస్తీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



ప్రజాపక్షం/పాల్వంచ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలోని స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరక అజిత్ మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమి వేలాన్ని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3న గురువారం జరుగు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకుని వేలం వేసేందుకు సిద్ధమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి ముందుకు అడుగులు వేస్తుందన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, నాయకులు నితిన్‌రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురాం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రఘునాథపాలెంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాతా రఘురాం మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడిపూడి శారద, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బోయన వెంకటనర్సయ్య, గుడిపూడి రామారావు, రెంట్యాల ప్రసాద్, భగవత్ నంద్యా, మంగ్యా, బుచ్చిబాబు, జగ్గయ్య, రామయ్య, అల్లిక రామకృష్ణ, ఐలేశ్వరరావు, కృష్ణ, ఉపేందర్, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల వేలాన్ని ఆపాలి



ప్రజాపక్షం/ తల్లాడ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని సిపిఎంపార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా బుధవారం తల్లాడలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ నిర్ణయాలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు అమ్ముకుని ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం ఆలోచన సరైందని కాదన్నారు. దీనిపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి హెచ్‌సియు భూములను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహనరావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్.మస్తాన్, సైదులు, బస్విరెడ్డి, రాములు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఆర్థికసాయం



ప్రజాపక్షం/జూలూరుపాడు: ఇటీవల కాలంలో ప్రమాదాలకు గురైన మండల పరిధిలోని పలు గ్రామాల భవన నిర్మాణ కార్మికులకు బుధవారం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. పుట్టకోట గ్రామానికి కోర్స కృష్ణ, వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన మోటపోతుల కృష్ణ, బోర చిరంజీవి కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బల్లార్గి నరసింహారావు, గుడిమెట్ల సీతయ్య, చింతపట్ల కృష్ణ, ఎస్కే కరిముల్లా, పూరేటి సత్యనారాయణ, వేముల నరసింహారావు, పోగుల వెంకటేష్, దర్శనాల వెంకటి, బట్టు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో డ్రంక్ అండ్ డ్రైవ్.. ఐదుగురికి జరిమానా

ప్రజాపక్షం / పాల్వంచ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఐదుగురు వ్యక్తులకు జరిమానా విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసుల వివరాలు ఇలా..పాల్వంచ పట్టణ ఎస్సై సుమన్ వాహనాలు తనిఖీ చేస్తుండగా పాల్వంచ పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ వాహనాలు నడుపుతుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించారు. ఈ పరీక్షలో వారు అధిక మోతాదులో మద్యం సేవించినట్టు రికార్డయింది. దీంతో వారిని పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా విచారణ అనంతరం ఐదుగురికి రూ.6,500 జరిమానా విధిస్తూ జడ్జి మెండు రాజమల్లు తీర్పు ఇచ్చారు. అనంతరం సదరు వ్యక్తులు కోర్టులో జరిమానా చెల్లించారు.

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/పాల్వంచ : హైదరాబాద్ సెంట్రల్ యూనిర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూముల వేలాన్ని వేయడాన్ని, అదేవిధంగా విద్యార్థుల అక్రమ అరెస్టును ఖండిస్తూ బుధవారం పాల్వంచలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎవ పట్టణ కార్యదర్శి పొదిల తులసీరాం మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి వేలాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యవర్గ సభ్యులు కె.సత్య, ఎస్‌కె నిరంజన్, సీనియర్ నాయకులు షేక్ రహీం, భాషా, నారాయణ, సోమలింగం, గుర్రం రాములు, యాకూబ్, కళ్యాణ్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతికి వీల్‌చైర్ వితరణ



ప్రజాపక్షం/పెనుబల్లి: అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుపడిపోయిన యువతికి వీల్‌చైర్ ను వితరణగా అందజేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీ లో నివాసం వుంటున్న దొంతు రమాదేవి అనే యువతి కి గత ఏడాది అనారోగ్యంతో తన రెండుకాళ్లు చచ్చుపడిపోయి కదలలేని స్థితిలో మంచానికే పరిమితమై ఇబ్బందిపడుతుంది. యువతి తల్లి కి అనారోగ్యం, తండ్రి కూలీ పని చేస్తూ భార్య, కూతురిని పోషిస్తుండగా వారి ఇబ్బందిని చూసి వియం బంజర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ కి తెలియజేయడంతో మండాలపాడు కు చెందిన ట్రస్ట్ నిర్వహకురాలు జోనెబోయిన అన్నపూర్ణ 8 వేల రూపాయలు విలువైన వీల్‌చైర్ ను బుధవారం యువతి తండ్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్‌కుమార్, వంగా నిరంజన్, భూక్య ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం అందిస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ



**-సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో సంతోషం**
**-ఎంఎల్ఏ డా.మట్టా రాగమయి**

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సన్న బియ్యం అందిస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని, సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో సంతోషాలు వెలివిరుస్తున్నాయన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. బుధవారం పట్టణంలోని ఆయా రేషన్ దుకాణాల్లో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనివాస రోడ్ లో గల 5వ నెంబర్ డీలర్ షాపు నందు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కోసం సరఫరా చేసిన సన్నబియాన్ని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమం, ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమన్నారు. సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతుందని, పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచనా సంకల్పం తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని, అందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, చల్ల గుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పింగళి సామ్యూల్, మాజీ కౌన్సిలర్లు పద్మజ్యోతి, నాగలక్ష్మి, విరివాడ నాగభూషణం, ఆంగోతు రామారావు, షరీఫ్, ఎంఆర్ఓ, రేషన్ డీలర్స్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్బంగా లకారం ట్యాంక్ బండ్‌పై ఉన్న ఆయన విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్నగౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య మాట్లాడుతూ స్వరాజ్య స్థాపన కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్నగౌడ్, బిచ్చాల తిరుమలరావు, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, కృష్ణారావు గౌడ్, బొలగాని శ్రీనివాసరావు గౌడ్, సుదర్శన్‌రావు గౌడ్, తొలపనూరి దానయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజని గౌడ్, చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత



**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** దేశంలో పెరుగుతున్న పెట్రోల్ ధరలను అదుపు చేయాలని కోరుతూ సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులపై నమోదైన కేసు బుధవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే...2020 ఫిబ్రవరి 21న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నాయకత్వాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో అప్పటి జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు తో పాటు మరి కొంత మంది కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా ఐదు సంవత్సరాల విచారణ అనంతరం సరైన సాక్ష్యాధారాలు లేనందున సిపిఐ నాయకులపై పెట్టిన కేసును జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొట్టివేసింది. ముద్దాయిల తరుపున న్యాయవాదులుగా ఓరుగంటి శేషగిరిరావు, తోట రామాంజనేయులు, ఆర్. రాకేష్, కన్నెబోయిన నాగేశ్వరరావు లు వాదించారు. తమపై అక్రమంగా పెట్టిన కేసులను కోర్టు కొట్టివేయడంతో సిపిఐ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# జై బాపు, జై భీమ్, నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలి



**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**ప్రజాపక్షం/మణుగూరుః** జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు బుధవారం నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్పూర్తిని కాలరాస్తుందని, దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన న్యాయం కల్పించాలని, పాలకులు రాజ్యాంగం ఇచ్చి స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షపనియంగా ఉందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం కల్పిస్తున్నారని, ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్నదని, అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందామని రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కోఆర్డినేటర్ ఏలూరు కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పి. నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మణుగూరు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కూచిపూడి బాబు, సామ శ్రీనివాస్ రెడ్డి, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, కుర్రం రవి, గాండ్ల సురేష్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లమ్మకు ఘన నివాళి



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సర్వేశ్వరరావు మాతృమూర్తి ఆవుల పుల్లమ్మ దినకర్మ లు బుధవారం ఆయన స్వగృహంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ ఎంపిటిసి కె. రామారావు, మాజీ ఎంపిటిసి పాయం లక్ష్మయ్య, మామిడిపల్లి శ్రీనివాస్‌లు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ లక్ష్మణ్, బాబ్జాన్, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభం



**ప్రజాపక్షం/జూలూరుపాడుః** జూలూరుపాడు మండలం లోన మాచినిపేట ప్రభుత్వ చౌక దుకాణంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని బుధవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా స్వయంగా సన్నబియ్యాన్ని పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రేషన్ డీలర్ తో మాట్లాడుతు ప్రజా పంపిణి వ్యవస్థ (పిడిఎస్)కు ఎంత బియ్యం వస్తుంది, ఎంత నిల్వ ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా కార్డు దారులకు ఎంత సరఫరా చేస్తున్నారని ఆరా తీశారు. త్వరలోనే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, మండల నాయకులు, మల్లెల నాగేశ్వరరావు, సపవట్ నరేష్ , దారావత్ రాంబాబు, దొండపాటి శ్రీనివాసరావు (వాసు), ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, లకావత్ లచ్చు నాయక్, ఆర్కే నాయుడు, జగన్, గోపి, మెంతుల కృష్ణ, సతీష్, మిరియాల కిరణ్ కుమార్, వందనపు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాంబాబు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే విజయం మనదే..




**ప్రజాపక్షం/పినపాకః** విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చేలా కృషిచేయాలని, ఇష్టపడి చదివితే విజయం మనదేనని ఎంఈఓ నాగయ్య అన్నారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన శ్రీ విద్యా టెక్నో పాఠశాల ఫేర్వెల్ డే వేడుకలకు ఆయన హాజరయ్యారు. విద్యార్థుల లక్ష్యాలను ఏర్పరచుకొనే ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటరామిరెడ్డి, ప్రతాపరెడ్డి, కరస్పాండెంట్ రమణారెడ్డి, రమాదేవి, ప్రిన్సిపల్ రాధ, స్కూల్ ఇన్చార్జి శ్రీనివాసరావు, సనప భరత్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజిలు అన్నారు. బుధవారం ములకలపల్లి, జగన్నాధపురంలో గల రేషన్ షాపుల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీని ఎంఎల్ఏ జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదల కడుపు నింపేందుకే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీకై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ ఈపథకానికి దాదాపు రూ 12వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం ఇవ్వడం ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ములకలపల్లిలో ప్రారంభించుకోవడం చాలా సంతోషకర విషయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఉచితంగా ఆన్‌లైన్

**ప్రజాపక్షం/అశ్వాపురం:** ముస్లిం మైనార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఉచితంగా మండల కమిటీ ఆధ్వర్యంలో రూబీనా ఆన్లైన్ సెంటర్‌లో చేయడం జరుగుతుందని ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కే ఖదీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ముస్లిం యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం మైనార్టీ మండల కమిటీ ద్వారా మండలంలో ఉన్న ముస్లిం యువతి యువకులను కోరారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎండి రఫీ, ఖాన్, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె హబీబ్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎండి అమర్, ట్రెజరర్ ఎస్‌కె అబ్దుల్ రహీం, జాయింట్ సెక్రెటరీ ఎస్‌కే అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చల వైపు మావోయిస్టు పార్టీ

## - షరతులతో కూడిన ఒప్పందాలకు రెడీ



ప్రజాపక్షం/భద్రాచలం : నిషేదిత మావోయిస్టు పార్టీ శాంతి చర్యల వైపు అడుగులేస్తోంది. చట్టంతో కాదూ తుపాకి గొట్టంతోనే రాజ్యాన్ని స్థాపించవచ్చనే సిద్ధాతంతో ప్రభుత్వానికి కొరకరాని కొయ్యలుగా మారిన మావోయిస్టు పార్టీ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు తాము విధించే షరత్తులకు అంగీకరిస్తే తాము తక్షణమే కాల్పుల విరణకు పూనుకుంటామని కేంద్ర కమిటీ నుండి ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో సోషల్ మీడియాలో ఓ ప్రకటన చెక్కర్లు కొడుతోంది. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు పార్టీని అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమీత్ షా పదేపదే వల్లిస్తున్న నేపథ్యంలో మావోయిస్టు పార్టీ శాంతిచర్చలవైపు అడుగులేయడంపై విప్లవోధ్యమ విశ్లేషకుల్లో తీవ్రచర్చనీయాంశంగా మారింది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా జరుగుతున్న ఉధ్యమాన్ని ఆపాలని, మావోయిస్టు పార్టీ భేషరుతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలనే ఆంశంపై గత నెల 24 హైదరాబాద్‌లో శాంతిచర్చల కమిటీ రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించినట్లు మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేర్కొన్నారు. ప్రస్తుత స్థితి శాంతి చర్చల కమిటీ ఏర్పాటును, ఆయా సమావేశాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రయోజనాల కోసం తామెప్పుడు శాంతి చర్చలకు సిద్ధమే అని, అందు కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేసినట్లు అభయ్ పేర్కొన్నారు. అయితే ఇందుకు కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిస్సా, ఝార్ఖాండ్, మధ్యప్రదేశ్, తెలంగాణల్లో చేస్తున్న నరసంహారాన్ని నిలిపేయాలన్నారు. అంతేకాక సాయుధ బలగాల కొత్తక్యాంపుల ఏర్పాటును అపేయాలని, తాము చేస్తున్న ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే తాము తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తామని, శాంతి చర్చలకు మేధావులు, కవులు, జర్నలిస్టులు రచయితలు, హక్కుల సంఘాలందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి చర్యల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో , జిల్లా, తాలూకా కేంద్రాల్లోనే గాక యూనివర్సిటీల్లో ప్రచార క్యాంపెయిన్‌ను చేపట్టాలని కూడా మావోయిస్టు కేంద్ర కమిటీ కోరింది.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

# కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలి

## - జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు, రాజ్యాంగ మార్పుకు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మాల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఖమ్మం నియోజక వర్గంలోని 18వ డివిజన్‌లో కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజక వర్గ యాత్ర కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మాల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు హాజరై యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్‌పై అమిత్‌షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సహా యావత్ దేశం తీవ్రంగా ఖండించిందని స్పీకర్‌కు, ప్రధాన మంత్రికి చెప్పిన పట్టించుకోలేదన్నారు. గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేసినా ఎటువంటి చర్యలు లేవన్నారు. నేరుగా ప్రజల ముందుకే తీసుకెళ్లేందుకు ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి సూచనల మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలో ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. గత ఎన్నికల్లో 400 ఎంపి సీట్లు గెలిస్తే బిజెపి రాజ్యాంగాన్ని మార్చేదన్నారు. అహింస, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మున్ని స్మరించుకుందామని, అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు, అంబేద్కర్ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు, బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసింది వివరించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించడం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు బొడ్డు బొందయ్య, మహ్మద్ ఖాదర్, కార్పొరేటర్లు చామకూరి వెంకట నారాయణ, పాకాలపాటి విజయనిర్మల, మేడా వెంకటేశ్వరరావు, ప్రతిభారెడ్డి, బానాల లక్ష్మణ్, చంద్రిక, జ్యోతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

## పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/పినపాకః పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోంది కేవలం తెలంగాణ రాష్ట్రమేనని, ఈ నిర్ణయం చరిత్రాత్మకమని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం జగ్గారం గ్రామపంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం అనేక మహత్తరమైన పథకాలను ప్రారంభించారని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతోపాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయకపోవడం, మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా సోషల్ మీడియా రాద్ధాంతాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు బంధు, కౌలు రైతులకు సైతం ఆర్థిక సహాయం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ బండ పై సబ్సిడీ, ఇప్పుడు తాజాగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పేరుతో లోన్లు, ఇందిరమ్మ ఇల్లులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గతంలోనే తన హయాంలో అనేక రహదారులు ఏర్పాటు చేశామని, కొత్తగా మరికొన్ని రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, ఎంపీడీవో సునీల్, తాసిల్దార్ అద్దంకి నరేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ



ప్రజాపక్షం/అశ్వాపురం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియలో భాగంగా మల్లెలమడుగు గ్రామ పంచాయితీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు బుధవారం రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమ వీరరాఘవులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, రాగం మల్లయ్య, మానాది వెంకన్న, బారాజు సంపత్, దేపంగి వెంకటరమణ, సామకూరి వెంకన్న, గుర్రం చెన్నయ్య, కమటం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/కామేపల్లి:పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య అన్నారు. బుధవారం జాస్తిపల్లి గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పౌష్టికరమైన ఆహారాన్ని పేద ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగినటువంటి పేద మధ్యతరగతి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే రేషన్ షాపుల ద్వారా మరికొన్ని నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో రేషన్ డీలర్లు అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కామేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గబ్రు నాయక్, బాబుసింగ్, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, వివిధ శాఖల అధికారులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జమలాపురం నందు శ్రీ విశ్వావసు నామ సంవత్సర వసంత నవ రాత్రి బ్రహోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహిస్తున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం తన కార్యాలయంలో ఆలయ ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి స్వామి వారి కళ్యాణానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ ఎం.వీరస్వామి, జమలాపురం ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో వాలంటీర్లకు శిక్షణ





ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండాలో గత సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన భారీ వర్షాలకు ఆకేరు వరద రాకాసి తండా గ్రామం పై పడి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఇలాంటి పకృతి విపత్తులు వచ్చినప్పుడు సర్వం కోల్పోయి ఆపదలో ఉన్న ప్రజలను వరద ప్రభావం నుంచి తప్పించడానికి రాకాసి తండా గ్రామాన్ని మండల ఎంపీడీవో సిలార్ సహెబ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఆకేరు వరద రాకాసి తండా గ్రామం పై పడి ఎంత నష్టాన్ని మిగిలించిందో ప్రత్యక్షంగా వాలంటీర్లు పరిశీలించారు. జిల్లాస్థాయిలో వాలంటీర్లకు ప్రకృతి విపత్తును ఎలా ఎదుర్కోవాలో శిక్షణ నిర్వహిస్తుండగా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామాన్ని సందర్శించి ఒక్కరోజు శిక్షణ పొందారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సూచనల మేరకు వాలంటీర్లకు మండల ఎంపీడీవో సిలార్ సహెబ్ పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ నవాజ్ పాషా, మురహరి, మండల తహశీల్దార్ సుధీర్, ఆర్ఐ వీరయ్య, ఏఈఈ పంచాయతీరాజ్ ప్రఫుల్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఓ, నవనీత, సర్వేయర్ అప్పారావు, మండల ఈజిఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీమ్, జల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు మరియు గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.